క్లుప్తంగా

నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు

సదుం: మండలంలోని పాపిరెడ్డిగారిపల్లెలో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నట్టు నిర్వాహకులు వాసు, దామోదర తెలిపారు. 1న గ్రామోత్సవం, గణపతిపూజ, వాస్తుపూజ, హోమం, 2న అగ్నిప్రతిష్ఠ, క్షీరాదివాసం, హోమాలు, 3న కలశస్థాపన, విగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేకం కార్యక్రమాలు జరుగుతాయన్నారు. మూడు రోజుల పాటు అన్నప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు.

గరుడ విహారీ గోవిందా..



గరుడ వాహనంపై విహరిస్తున్న స్వామివారు

గుడుపల్లె: మండలంలోని కనమనపల్లెలోని ప్రసిద్ధ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం గరుడ సేవ అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు, అలంకరణలు జరిగాయి. పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి శ్రీస్వామివారిని దర్శించుకున్నారు. రాత్రి స్వామివారిని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి గరుడ వాహనంపై కొలువుదీర్చి పురవీధుల్లో ఊరేగించారు. మేళతాళాలు, వేద మంత్రోచ్చారణలు, భక్తుల గోవింద నామస్మరణల నడుమ ఊరేగింపు నయనానందకరంగా జరిగింది. అనంతరం ఆలయ ఆవరణలో శ్రీపద్మావతి సమేత శ్రీనివాసస్వామి కల్యాణోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు.

మృతురాలి కుటుంబానికి సాయం

గుడుపల్లె: మండలంలోని చీకటిపల్లెలో మునెమ్మ కుటుంబానికి ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్ సతీమణి దుర్గ ఆదివారం సాయం అందించారు. కుటుంబ పెద్దగా ఉన్న మునెమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఆ కుటుంబం పరిస్థితులు తెలుసుకుని ఆగ్రామానికి వెళ్లి దహన సంస్కారాల కోసం రూ.10 వేలను దుర్గా అందించారు. జెడ్పీటీసీ సభ్యుడు కృష్ణమూర్తి, నాయకులు మంజునాథ్ పాల్గొన్నారు.

గ్రామీణ పేదలకు మెరుగైన సేవలు

పుంగనూరు: మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణ పేదలకు మెరుగైన సేవలు అందిస్తామని సంస్థ ప్రతినిధి డాక్టర్ నందీశ్వర్ తెలిపారు. ఆదివారం సంస్థ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో వైకుంఠ రథం, ఫ్రీజర్‌బాక్సులను ఉచితంగా అందిస్తున్నామన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో విశ్రాంత ఎంఈవో సరస్వతి, ప్రతినిధులు నారాయణరెడ్డి, భక్తవత్సలరాజు, కృష్ణమూర్తి, త్యాగరాజు, వెంకటమునిి, నానబాలగణేష్, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆరిమాను గంగమ్మ జాతర




పూజల్లో ఎమ్మెల్యే వెంకటేగౌడ

పలమనేరు: మండలంలోని కొలమాసనపల్లె పంచాయతీ గొల్లపల్లె వద్ద వెలసిన శ్రీఆరిమాను గంగమ్మ జాతర ఆదివారం వైభవంగా జరిగింది. స్థానిక ఎమ్మెల్యే వెంకటేగౌడ పూజల్లో పాల్గొన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని, వర్షాలు బాగా కురవాలని వేడుకున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు.

కర్ణాటక మద్యం స్వాధీనం ఇద్దరు అరెస్టు

వి.కోట : కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న ఇద్దరిని ఆదివారం అరెస్ట్ చేసి, మద్యం, బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్టు సీఐ లింగప్ప తెలిపారు. ఆయన కథనం.. మండలంలోని ఏడుచుట్ల కోట గ్రామానికి చెందిన రాజు, అదే గ్రామానికి చెందిన దేవరాజులు కుమారుడు జగదేవ బైక్‌లో 90 ఎంఎల్ టేట్రా ప్యాకెట్లు ఆరు కేసుల్లో కర్ణాటక నుంచి తరలిస్తున్నట్లు పోలీసులకు ముందస్తు సమాచారం అందింది. కర్ణాటక సరిహద్దు కత్రిపల్లె రోడ్డు వద్ద వారిని కాపుకాచి పట్టుకున్నారు. మద్యాన్ని, బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించిన్నట్లు సీఐ వివరించారు.



నిందితుల అరెస్ట్ చూపుతున్న సీఐ

పేదల ఆనందం చూడలేని చంద్రబాబు



పలమనేరు: మేము సిద్ధం–మా బూత్ సిద్ధంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

పలమనేరు: పేదలు ఆనందంగా ఉంటే చంద్రబాబునాయుడుకు కడుపుమంట అని ఎమ్మెల్యే వెంకటేగౌడ్ తీవ్రంగా ఆరోపించారు. పేదల బతుకులు బాగుపడాలన్నా, ఇప్పుడు అందుతున్న సంక్షేమ పథకాలు రావాలన్నా మళ్లీ జగనన్న సీఎం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. మండలంలోని సముద్రపల్లె పంచాయతీలో ఆదివారం జరిగిన 'మేం సిద్ధం మా బూత్ సిద్ధం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతినెల ఒకటో తేదీన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, రోగులకు వలంటీర్ల ద్వారా పింఛన్ ఠంచనుగా అందేదన్నారు. పేదలు సంతోషంగా ఉంటే చూసి సహించలేని చంద్రబాబు, నిమ్మగడ్డ రమేష్‌తో కలసి వలంటీర్లను పింఛన్ల బట్వాడా చేయకుండా కుట్రలు పన్నారని ఆరోపించారు. గతంలో జన్మభూమి కమిటీల ద్వారా ఇబ్బందులు పడినట్టు మళ్లీ చేయాలనే తలంపుతోనే చంద్రబాబు ఇలాంటి నీచమైన పనులకు వడిగట్టారని విమర్శించారు. రాష్ట్రంలోని వలంటీర్లు కేవలం టీడీపీ నాయకులు మాటలకు బాధపడే తమ పోస్టులకు రాజీనామా చేస్తున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం పేదలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ బాలాజీనాయుడు, రాష్ట్ర కార్యదర్శి రంగన్న, విశ్వనాథరెడ్డి, రాజారెడ్డి, చెంగారెడ్డి,తిరుమలేష్, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

బాబుకు అవ్వాతాతలే షాక్ ఇస్తారు

పులిచెర్ల(కల్లూరు): ఒకటో తేదీనే వలంటీర్ల ద్వారా అందే పింఛన్ల ప్రక్రియను చంద్ర బాబుఅండ్ కో ఆపించడం హేయమని, బాబుకు ఎన్నికల్లో అవ్వాతాతలే తగిన బుద్ధి చెబుతారని ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్ తెలిపారు. కల్లూరులో ఆదివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఒకటో తేదీనే వలంటీర్ల ద్వారా అవ్వాతాతల ఇళ్ల వద్దకే పింఛన్‌ను అందజేస్తోందని తెలిపారు. మందులకు, డయాలసిస్ పేషంట్లు, దివ్యాంగులు ఈ పింఛన్ మొత్తం కోసం ఎదురు చూస్తుంటారని పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో పింఛన్లను వలంటీర్లు పంపిణీ చేయకూడదని ఎన్నికల సంఘానికి టీడీపీ అండ్‌కో ఫిర్యాదు చేశారని మండిపడ్డారు. గ్రామ సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంటు మాత్రమే పింఛన్ పంపిణీ చేసే వీలు ఉంటుందని, ఆ ఉద్యోగి 20 రోజుల పాటు వృద్ధులకు పింఛన్ పంపిణీ చేయాల్సి ఉంటుందన్నారు. తమను ఇబ్బందులకు గురిచేసే చంద్రబాబుకు అవ్వాతాతలే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పనున్నారని పేర్కొన్నారు. ముందు నుంచే చంద్రబాబు, పవన్ కల్యాణ్ వలంటీర్లపై వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ తమ అక్కసు వెలగక్కుతున్నారని తెలిపారు. పార్టీ మండల కన్వీనర్ నాదమునిరెడ్డి, ముర్వత్‌బాషా, రెడ్డీశ్వరరెడ్డి, ఎస్ఎస్‌రెడ్డి ప్రకాష్, ఆనంద, చంద్రశేఖరరెడ్డి, గోవిందరెడ్డి, నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ పంపిణీని అడ్డుకోవడం తగదు

రొంపిచెర్ల: వృద్ధులకు వలంటీర్లు పింఛన్ చేయకూడదని ఎన్నికల కమిషన్‌కు లేఖ రాసి అడ్డు కోవడం టీడీపీకి తగదని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రెడ్డిశ్వర్ రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ ఇబ్రహీంఖాన్ అన్నారు. వారు రొంపిచెర్లలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీకి పింఛనర్లు ఓట్లు వేస్తారని ఎన్నికల ముందే అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఎన్నికల సంఘం తగు చర్యలు తీసుకుని పింఛన్ల పంపిణీని వలంటీర్లుకు అప్పగించాలని కోరారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగితే ఓడిపోతామని టీడీపీ అండ్‌కో ముందే అల్లర్లు సృష్టిస్తున్నాయని ఆరోపించారు. ఎన్ని పార్టీలు కలసి వచ్చిన గెలుపు వైఎస్సార్‌సీపీదేన్నారు. నాయకులు అలీంఖాన్, కరీముల్లా, ప్రశాంత్ రెడ్డి, విజయశేఖర్, శ్రీనాదనాయుడు, బాలాజీ, చిన్న నాగరాజ, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



కల్లూరు: సమావేశంలో మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు



రొంపిచెర్ల : మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సీఎం పర్యటనను విజయవంతం చేద్దాం



మాట్లాడుతున్న ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి

పులిచెర్ల(కల్లూరు): ఏప్రిల్ 3వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కల్లూరులో నిర్వహించే బస్సు యాత్రను విజయవంతం చేద్దామని ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్ పిలుపునిచ్చారు. ఆదివారం కల్లూరులో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి బస్సు యాత్రకు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు.అలాగే 2న మదనపల్లెలో జరిగే ముఖ్యమంత్రి సభకు భారీగా హాజరై జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ మండల కన్వీనర్ నాదమునిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ముర్వత్‌బాషా, రెడ్డీశ్వరరెడ్డి, పోకల చంద్ర, ఎస్ఎస్ రెడ్డి ప్రకాష్, నాగరాజప్రసాద్, షకూర్, ఆనంద, రాయల్‌మోహన్, చంద్రశేఖరరెడ్డి, చెంచురెడ్డి, సౌకత్‌అలీ, గోవిందరెడ్డి, రాఘవరెడ్డి, రాజశేఖరరెడ్డి, రఘునాథరెడ్డి, దామోదర్ పాల్గొన్నారు.

వైభవంగా పుష్పపల్లకి ఊరేగింపు

బైరెడ్డిపల్లె : మండలంలోని కడపనత్తం సమీపంలో వెలసిన శ్రీనల్లగుండ్రాయస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి పుష్పపల్లకి ఊరేగింపు నేత్రపర్వంగా జరిగింది. విద్యుద్దీపాలు, రంగు రంగుల పుష్పమాలికతో సుందరగా అలంకరించిన పల్లకిలో శ్రీఅలివేలు మంగమ్మ, పద్మావతి సమేత శ్రీనల్లగుండ్రాయస్వామి ఉత్సవ మూర్తులను కొలువుదీర్చి అర్చకులు రామకృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం పుష్పపల్లకి ఊరేగింపు వైభవంగా జరిగింది.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

గంగవరం: పలమనేరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1984–85 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఒక్కటయ్యారు. గంగవరంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన గెట్ టుగెదర్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వెంకటేగౌడ హాజరయ్యారు. 42 ఏళ్ల తరువాత ఒకేచోట కలవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఆత్మీయంగా పలకరించుకుంటూ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుత యోగక్షేమాలు తెలుసుకున్నారు. సమ్మేళనంతో అందరినీ ఒకేచోట సమావేశ పరిచేందుకు కృషి చేసిన గిరిరాజారెడ్డి, నంద, శీన, కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు. 50 మందికి పైగా పూర్వ విద్యార్థులు సమ్మేళనంలో పాల్గొన్నారు.

నవోదయలో ప్రతిభ



చేతన్ గౌడ్

పుంగనూరు: పట్టణంలోని కృష్ణారెడ్డి శ్రీచైతన్య విద్యార్థులు నవోదయ పరీక్షల్లో విజయ ఢంకా మోగించారు. ఆదివారం ప్రిన్సిపాల్ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ తమ విద్యాసంస్థ విద్యారుథులు 90 మంది పరీక్షలకు హాజరుకాగా, 18 మంది సీట్లు సాధించారని తెలిపారు. వీరిని ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు అభినందించారు.

శాంతిపురం: మండలంలోని కొలమడుగు జెడ్పీ ఉన్నత పాఠశాల ఐదవ తరగతి విద్యార్థి చింతమాని చేతన్‌గౌడ్ నవోదయ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించినట్టు హెచ్ఎం విజయకుమార్ తెలిపారు. 6వ తరగతిలో ప్రవేశానికి మదనపల్లె నవోదయ స్కూలుకు ఎంపికయ్యాడని తెలిపారు. ఉపాధ్యాయులను, విద్యార్థిని హెచ్ఎం అభినందించారు.

అభివృద్ధిని చూసి ఆదరించండి



తెల్లనీళ్లపల్లెలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న నేతలు

- జగనన్నతోనే అభివృద్ధి, సంక్షేమం
- పల్లెల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం

చౌడేపల్లె: జగనన్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే వైఎస్సార్ సీపీని ఆదరించాలని జెడ్పీటీసీ సభ్యుడు ఎన్. దామోదరరాజు అభ్యర్థించారు. ఆదివారం ఎంపీపీ రామమూర్తి, పార్టీ మండల కన్వీనర్ అంజిబాబు, జేసీఎస్ కన్వీనర్ రుక్మిణమ్మ, వైస్ ఎంపీపీ సుధాకర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి, నాయకులతో కలసి గడ్డంవారిపల్లె పంచాయతీ తెల్లనీళ్లపల్లెలో, చారాల పంచాయతీలో ఆయన ఇంటింటా ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి పథకాల లబ్ధిని వివరించారు. ఊహించని రీతిలో పుంగనూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఎమ్మెల్యేగా, రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని మరోసారి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. 29 ఏచింతమాకులపల్లె పంచాయతీలో వైస్ ఎంపీపీ నరసింహులు యాదవ్, సర్పంచ్ హైమావతి, రవికుమార్‌రెడ్డి, పార్టీనేతలతో కలిసి ప్రచారం చేశారు. కాగతి పంచాయతీలోని గ్రామాల్లో డీసీసీబీ డైరెక్టర్ రమేష్‌బాబు, సర్పంచ్ షంషీర్, ఎంపీటీసీ సభ్యురాలు అపర్ణ పార్టీనేతలతో కలిసి ప్రచారం చేశారు. పెద్దకొండామర్రి పంచాయతీ నాగిరెడ్డిపల్లెలో సర్పంచ్ జయసుధమ్మ, నాగభూషణరెడ్డి నేతలతో కలిసి ప్రచారం చేశారు. కాటిపేరిలో సర్పంచ్ సరితా రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రాజారెడ్డి, శ్రీనివాసులు పార్టీశ్రేణులతో కలిసి ఇంటిటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్‌లు భాగ్యవతి, ఓబుల్‌రెడ్డి, విజయకుమారి, బోయకొండ ఆలయ ట్రస్టుబోర్డు సభ్యుడు పవన్‌కుమార్, ఎంపీటీసీ సభ్యుడు శ్రీరాములు, నేతలు రెడ్డెప్ప రెడ్డి, మంజునాథ్, మోహన్‌రెడ్డి, హరిబాబు, ప్రమోద్‌రెడ్డి, రమణారెడ్డి, మునిరాజ, రాజన్న, లక్ష్మీనారాయణ, జీవన్‌రెడ్డి, నాగరాజ, హుస్సేన్, మునిరాజారెడ్డి, నరసింహారెడ్డి, రాంబాబు, నారాయణ, వెంకటరమణ, బ్రహ్మానందరెడ్డి, కృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, రామకృష్ణ, గిరిబాబు, చిన్నప్ప తదితరులున్నారు.



నాగిరెడ్డిపల్లెలో ఇంటింటి ప్రచారం



కాటిపేరిలో ప్రచారం నిర్వహిస్తున్న నేతలు

వైఎస్సార్ సీపీలోకి 35 టీడీపీ కుటుంబాలు



గుండ్లసాగరంలో వైఎస్సార్ సీపీలో చేరిన రామకుప్పం నాయకులు

కుప్పంరూరల్/రామకుప్పం : టీడీపీకి చెందిన 35 కుటుంబాలు ఆదివారం వైఎస్సార్ సీపీలో చేరాయి. కుప్పం మండలం, చందం పంచాయతీకి చెందిన 25 కుటుంబాలు కుప్పం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ సమక్షంలో పార్టీలో చేరారు. వీరికి కండువాలు వేసి భరత్ పార్టీలోకి ఆహ్వానించారు. ఆదివారం రాత్రి గుండ్లసాగరంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు సందర్భంగా రామకుప్పంకు చెందిన 10 మైనారిటీ కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ప్రజారంజక పాలన అందించి, పేదల పక్షపాతిగా నిలిచిన జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలవాలనే వైఎస్సార్‌సీపీలో చేరినట్లు ప్రకటించారు. అలాగే గంగవరం, కీలపట్ల పంచాయతీల్లోని 70 కుటుంబాల వారు ఎమ్మెల్యే వెంకటేగౌడ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు.



చందం పంచాయతీలో పార్టీలో చేరిన టీడీపీ కుటుంబాలు



గంగవరం: నల్లసానిపల్లెలో వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే వెంకటేగౌడ

వైఎస్సార్‌సీపీతోనే అన్ని వర్గాల సంక్షేమం



రొంపిచెర్లలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

రొంపిచెర్ల: వైఎస్సార్ సీపీతోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమని, రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డిని, పుంగనూరు ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని రానున్న ఎన్నికల్లో గెలిపించాలని ప్రజా ప్రతి నిధులు, నాయకులు ఆదివారం ఉధృతంగా ఇంటింటా ప్రచారం చేశారు. మోటుమల్లెల పంచాయతీ ఓటర్లు చాలా మంది బెంగుళూరులో స్థిర పడడంతో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయశేఖర్, సర్పంచ్ జీవలత అక్కడికి వెళ్లి ప్రచారం చేశారు. బాలనాగిరెడ్డిగారిపల్లె దాసరిగుడెంకు చెందిన 50 కుటుంబాలు బెంగుళూరులో ఉన్నారు. వీరందరు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. రొంపిచెర్ల, బొమ్మాయిగారిపల్లెలో పార్టీ మండల కన్వీనర్ ఇబ్రహీంఖాన్, పెద్దమల్లెలలో వైస్ ఎంపీపీ నేలు రెడ్డెప్ప ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నీలుఫర్, ఎంపీటీసీ సీరాజున్నీసా, నాయకులు చెంచురెడ్డి, డాక్టర్ శ్రీనాథ్, కోటా వెంకటరమణ, కుమార్, విజయ భాస్కర్ రెడ్డి, వెంకటరమణా రెడ్డి, మల్లికార్జున రెడ్డి, అలీంఖాన్, ఎం.భాస్కర్ రెడ్డి, రవీంద్ర, సైఫుల్లాఖాన్, ముజీబ్, శ్రీనాదనాయుడు, వెంకటరత్నం, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.



రొంపిచెర్ల: బెంగళూరులో ఎన్నికల ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు రెడ్డీశ్వర్ రెడ్డి

ఘనంగా ఈస్టర్ వేడుకలు

పలమనేరు: పట్టణంలోని పలు చర్చిల్లో ఈస్టర్‌సండేను ఆదివారం క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. కార్నర్ స్టోన్ చర్చిలో ఫాదర్ రెవ్ శ్యామూల్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు గుడ్‌ఫ్రైడే రోజున శిలువతో మరణించి, మూడో రోజు పునరుర్థానుడైన రోజు కాబట్టి ఈస్టర్ సండేగా జరుపుకుంటున్నట్టు తెలిపారు. ప్రత్యేక ప్రార్థనలు, ఆరాధనలు జరిగాయి. స్థానిక పోలీస్ లైన్‌లోని లైట్ ఆఫ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.

వి.కోట: పుణ్యప్రదమైన ఈస్టర్ పండుగ(ఏసు పునరుత్థానం)ను ఆదివారం క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఈస్టర్ పండుగ సారాంశాన్ని ఫాస్టర్ రాజేంద్రన్ వివరించారు. పట్టణంలోని బేతేల్ చర్చిలో ఈస్టర్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్ మాట్లాడుతూ లోక కల్యాణార్థమై శిలువపై ప్రాణాలు అర్పించిన ఏసుప్రభువు మూడో రోజు పునరుత్థానుడై తాను మీ సంరక్షణ కోసం సజీవంగా ఉన్నానని నిరూపించారని తెలిపారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం అన్నదానం చేశారు.

కల్లూరులో..

పులిచెర్ల(కల్లూరు): కల్లూరు చర్చిలో ఆదివారం ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాస్టర్ ధనరాజ్ మాట్లాడుతూ యేసుక్రీస్తు ప్రభువు మృత్యుంజయుడుగా పునరుర్థానుడైన రోజును ఈస్టర్ సండేగా పిలుస్తారన్నారు. ప్రత్యేక ఆరాధనలు చేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పుంగనూరులో..

పుంగనూరు: పట్టణంలోని క్రైస్తవులు ఆదివారం భక్తి శ్రద్ధలతో ఈస్టర్ పండుగను జరుపుకున్నారు. ఉదయం ఉపవాస దీక్షలతో చర్చికి వెళ్లి ప్రార్థనలు నిర్వహించారు. బైబిల్ పఠనం చేశారు. పెద్దల సమాధుల వద్దకు వెళ్లి పుష్పాంజలి ఘటించి, ప్రార్థనలు చేశారు.

గుడుపల్లె మండలంలో..

గుడుపల్లె: మండలంలోని నల్లగాంపల్లె వద్ద ఉన్న చర్చిలో ఈస్టర్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్వామిదాస్ చింతల సిస్టర్, నయోమి సంఘ పెద్దలు పాల్గొన్నారు.

శాంతిపురంలో..

శాంతిపురం: క్రీస్తు పునరుర్థాన(ఈస్టర్ సండే) పర్వదినాన్ని క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఐదుగుమాకులపల్లె వద్ద ఉన్న చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు, కార్యక్రమాలు నిర్వహించారు. పాస్టర్ స్వామిదాసు మాట్లాడుతూ సిలువలో ఏసు ప్రభువు మరణించి, మళ్లీ మూడవ రోజు మరణాన్ని జయించి పునరుర్థానుడయ్యారని చెప్పారు.



వి.కోట : ప్రార్థన చేయిస్తున్న పాస్టర్



వి.కోట : ప్రత్యేక ప్రార్థనలో క్రిస్టియన్లు



పుంగనూరు: సమాధుల వద్ద ప్రార్థనలు





పలమనేరు : ఈస్టర్ డే ప్రత్యేకతను వివరిస్తున్న రెవరెండ్ శామ్యూల్, కల్లూరు చర్చిలో..



గుడుపల్లెలో..